# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి. ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



01.12.2024 ఆదివారం Sunday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 220 | పేజీలు : 10 Pages : 10 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy


## మళ్లీ పులి దాడి

- రైతుకు తీవ్రగాయాలు, ఆస్పత్రికి తరలింపు
- భయాందోళనలో పరిసర ప్రాంత ప్రజలు

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి మళ్లీ పంజా విసిరింది. శుక్రవారం పులి దాడిలో లక్ష్మి అనే మహిళ మృతిచెందగా, శనివారం సిర్పూర్ మండలం దుబ్బగూడ శివారులో చేనులో పని చేసుకుంటున్న సురేశ్ అనే రైతుపై దాడి చేసింది. దీంతో అతడికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.



02


## అవి'నీటి' తిమింగలం

- ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈఈ
- బంధువుల ఇండ్లలో సోదాలు
- రాష్ట్రవ్యాప్తంగా 30 చోట్ల తనిఖీలు
- నిఖేష్‌కుమార్ అక్రమాస్తులు రూ.150 కోట్లపైనే

02

హైదరాబాద్, నవంబర్ 30 : తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు.







# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్‌కు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

"గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు.

**మహబూబ్‌నగర్, నవంబర్ 30 :** "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు.

మిగతా 2 లో

## ఇండస్ట్రియల్ కారిడార్ కోసం నోటిఫికేషన్

02



## టీజీపీఎస్సీ చైర్మన్‌గా వెంకటేశం

- ఫైల్‌పై సంతకం చేసిన గవర్నర్
- ఎల్లుండి ముగియనున్న మహేందర్‌రెడ్డి పదవీకాలం
- రేపు బుర్రా బాధ్యతల స్వీకరణ

03

## 317 జీవో బాధితులకు భారీ ఊరట



- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..
- మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు
- ఫైల్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంతకం
- ఉద్యోగులకు ఇక పండగే..!

02




## అమెరికాలో కాల్పులు

- ఖమ్మం జిల్లా విద్యార్థి సాయితేజ మృతి

02

## చివరి దశకు సర్వే



- ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు
- వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

02

## గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు

- విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు..
- నాణ్యమైన భోజనం అందక రోడ్లపైకి విద్యార్థులు
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

03



## హైదరాబాద్‌లో మరో వైరస్

ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

- చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్
- రోజుకు 100పైగా కేసులు నమోదు
- న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

03



## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

- బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు
- ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్
- కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

03



# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

మొదటి పేజీ తరువాయి

రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. “నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది,” అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. “ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు,” అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. “వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే” అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. “గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం,” అని అన్నారు.



## కొమురంభీం జిల్లాలో మళ్లీ పులి దాడి



**ఉద్యమ కెరటం, సిర్పూర్(టీ):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి మళ్లీ పంజా విసిరింది. శుక్రవారం పులిదాడిలో లక్ష్మి అనే మహిళ మృతిచెందగా, శనివారం ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. సిర్పూర్ మండలం దుబ్బగూడ శివారులో శనివారం ఉదయం చేనులో పని చేస్తున్న రౌత్ సురేష్ అనే రైతుపై పులి దాడి జరిగినప్పుడు భార్య సుజాత గట్టిగా కేకలు వేస్తూ బండరాళ్లతో పులిపై విసిరింది. గమనించిన తోటి రైతులు అక్కడకు పరుగున రావడంతో పులి అక్కడి నుంచి పారిపోయింది. సురేష్ పై పులి దాడి చేయడంతో మెడపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రికి తరలించి సురేష్‌ను చికిత్స అందించారు. అయితే సురేష్ పరిస్థితి విషమించడంతో సిర్పూర్ నుంచి కాగజ్ నగర్ తరలించారు. మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించాలని వైద్యులు తెలిపారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. అటవీ అధికారులు పులి సంచరిస్తున్న దుబ్బగూడా ఏరియాలో డ్రోన్ కెమెరాతో జల్లెడ పడుతున్నట్లు ఎఫ్ఆర్వో ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

**హైదరాబాద్,నవంబర్ 30:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో ‘సెల్ఫీ ఆఫ్ సక్సెస్’ పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలి

### ఖమ్మం జిల్లా రామన్నపేటకు చెందిన సాయితేజ మృతి



**ఖమ్మం, నవంబర్ 30:** అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. చికాగోలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 26 ఏళ్ల సాయి తేజ అనే విద్యార్థి మరణించాడు. అతడు ఖమ్మం రూరల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన వాడిగా గుర్తించారు. సాయితేజ ఎంఎస్ చదవడానికి నాలుగు నెలల క్రితమే యూఎస్ వెళ్లినట్లు తెలిసింది. అయితే, కాల్పులకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సాయి తేజ మరణంతో రామన్నపేట్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్తతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## చివరి దశకు కుటుంబ సర్వే



**హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

మొదటి పేజీ తరువాయి



నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేశ్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్ తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 - రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

**ఢిల్లీ:** మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

## ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం నోటిఫికేషన్

**హైదరాబాద్, నవంబర్30:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈక్రమంలోనే దుద్యాల మండలంలోని లగచర్లలో 110 ఎకరాల 32 గుంటలు, పోలేపల్లిలో 71 ఎకరాల 39 గుంటల భూసేకరణ కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. లగచర్లలో రైతులు, స్థానికుల ఆందోళనల నేపథ్యంలో అంతకుముందు ఇక్కడ ఫార్మా విలేజ్ కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఇటీవల ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. గతంలో దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలెపల్లి గ్రామాల్లో ఫార్మావిలేజ్ కోసం 1,538 ఎకరాల భూసేకరణ కోసం నోటిపిషన్ జారీ చేసిన సర్కారు ఉద్రిక్తతల నేపథ్యంలో వెనక్కి తగ్గింది. ఫార్మా విలేజ్‌కు బదులుగా తాజాగా మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం భూములు సేకరించనుంది. కాలుష్యకారక ఫార్మా కంపెనీల కోసం భూములు ఇవ్వబోమని ఆయా గ్రామాల రైతులు విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఫార్మా విలేజ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. కాలుష్యం లేని, పర్యావరణ హిత పరిశ్రమల ఏర్పాటుకే పారిశ్రామిక వాడ ఏర్పాటులో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. పరిశ్రమల ఏర్పాటు ద్వారా కరవు పీడిత ప్రాంతమైన కొడంగల్లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది.

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి. అన్నింటినీ పరిశీలించి, ఉప సంఘం నివేదికను తయారు చేసింది. దాన్నే ముఖ్యమంత్రికి సమర్పించింది. అయితే.. సబ్ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఉద్యమ కెరటం

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

ఆదివారం

01 డిసెంబర్ 2024




# రైతుబంధును బంద్ పెట్టే కుట్ర

- బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు
- ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్
- కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు
- మాజీ మంత్రి హరీశ్‌రావు




హైదరాబాద్, నవంబర్ 30 : ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉ ంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు

- విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు..
- నాణ్యమైన భోజనం అందక రోడ్డెక్కిన విద్యార్థులు
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, నవంబర్ 29 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్ధిపేటలో దీక్ష చేయని మనిషే లేడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉ ద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం నమోదైందని హరీశ్‌రావు అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.

# హైదరాబాద్‌లో మరో వైరస్

- ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం
- చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్
- రోజుకు 100పైగా కేసులు నమోదు
- న్యూమోనియా బారిన చిన్నారులు



**హైదరాబాద్, నవంబర్ 30 :** గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉ ష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉ ందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

# అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

- భారత్ గణనీయమైన పురోగతి
- 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం
- ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్ 30 :** దేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉ పగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉ పగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉ పగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్, భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.




# డీప్‌ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

- డీప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు
- ఏఐ టెక్నాలజీని చెడు కోసం వినియోగిస్తున్నారు
- సెలెబ్రిటీల పరువు తీయడానికి వాడుకుంటున్నారు
- కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి డీప్ ఫేక్ ల ఉపయోగం
- ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి
- డేటా సైన్స్ సమిట్‌లో కీలక అంశాలు

**హైదరాబాద్, నవంబర్ 30:** మారిన టెక్నాలజీతో పాటు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకొని డీప్ ఫేక్ వీడియోలను రూపొందిస్తూ కొందరు ఫేక్ వీడియోలను తయారు చేస్తున్నాయి. అయితే ఇలాంటి వీడియోలను అడ్డుకునే అవసరం వచ్చిందని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి చెప్పుకొచ్చారు. డీప్ ఫేక్‌ల వల్ల విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, మంచి కోసం ఉపయోగించాల్సిన ఏఐ టెక్నాలజీలను చెడు కోసం వినియోగిస్తున్నారని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో డేటా సైన్స్ సమిట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఐపీఎస్ అధికారులు, ప్రొఫెసర్లు, ఏఐ నిపుణులు నవంబర్ 29న నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులను దెబ్బతీయడం కోసం డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారని, ఏఐ ద్వారా ముఖాలను మార్చడం, సెలెబ్రిటీల వాయిస్ తో ఇతర వ్యాఖ్యలు చేసేలా ఏఐ ద్వారా సృష్టించడం జరుగుతూ ఉన్నాయన్నారు సుధాకర్ ఉడుముల. సినీ నటుల దగ్గర నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఎవరినైనా సరే ఈ డీప్ ఫేక్ ల ద్వారా ఫేక్ వార్తలను సృష్టించడం వీలవుతుంది. ఒకప్పుడు డీప్ ఫేక్ లను గుర్తించడం కాస్త సులువుగా ఉండేది.. కానీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కారణంగా ఏది డీప్ ఫేక్, ఏది ఒరిజినల్ అని కనుగొనడం కష్టంగా మారిపోతోంది. ఏఐని మంచి కోసం ఉపయోగించకుండా చెడు కోసం ఉపయోగిస్తూ ఉండడమే ఈ పరిణామాలకు కారణమవుతోందన్నారు. సెలెబ్రిటీల పరువు తీయడానికి, కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు చేయడానికి, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారు. డేటా సైన్స్ సమ్మిట్‌ను బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ ఓవెన్ ప్రారంభించారు. కీనోట్ స్పీకర్ గా లారా బాల్డ్విన్, దక్షిణాసియా సైబర్ లీడ్, బ్రిటిష్ హై కమిషన్ వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియా నుండి మెయిన్ స్ట్రీమ్ మీడియాలోకి వచ్చేయడం కూడా ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు ఫేస్ బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ కూడా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోషల్ మీడియా సైట్స్ 'ఇన్ బిల్ట్ డీప్ ఫేక్ డిటెక్షన్ అల్గారిథమ్' ను తీసుకుని వస్తే వీటిని కట్టడి చేయడం సులభం అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఈ డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి కాబట్టి బాధ్యత తీసుకోవాల్సింది కూడా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లదే. ఏఐ ని రెగ్యులేట్, ఎడ్యుకేట్, డిటెక్ట్ విషయంలో సమిష్టి కృషి అవసరం. భారతదేశంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఫ్యాక్ట్ చెకర్లు మిస్ ఇన్ఫర్మేషన్ కాంబాట్ అలయెన్స్ ను స్థాపించారు. ఇందులో భాగంగా డీప్ ఫేక్ అనాలసిస్ యూనిట్ ను కూడా తీసుకొచ్చారు. ఎవరికైనా డీప్ ఫేక్ మీద అనుమానాలు ఉంటే ఈ యూనిట్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. భారత్ లో ఫ్యాక్ట్ చెకింగ్ కు సరైన తోడ్పాటును అందించడం లేదు. మీడియా లిటరసీలో భాగంగా డీప్ ఫేక్ అంటే ఏమిటి, అవి ఎలాంటి ప్రమాదాలకు కారణమవుతాయి లాంటి వివరాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. లావోస్, కంబోడియా లాంటి దేశాల్లో కూర్చొని భారతదేశంలోని పిల్లలు కిడ్నాప్ అయ్యారు, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సైబర్ నేరగాళ్లు డీప్ ఫేక్ ఆడియో, వీడియోలను వాడుతూ మోసాలకు తెగబడుతూ ఉన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. డీప్ ఫేక్ లు ఎన్నో మోసాల్లో భాగమయ్యాయి, మీడియాలోకి చొచ్చుకొస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను మార్చే ప్రమాదం కూడా ఉంది. డీప్ ఫేక్ లను వాడి అసభ్యకరమైన వీడియోలను కూడా సృష్టిస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా మన వీడియోలను ఎవరైనా డీప్ ఫేక్ చేశారా అని కూడా తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం మనకు వచ్చింది. ముఖ్యంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. డీప్ ఫేకింగ్ రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమవుతుంది. ఆర్థికంగా కూడా చాలా ఎంతో మందికి ఇబ్బందులు ఎదురవుతాయి. డీప్ ఫేక్ కారణంగా అటు మంచి, ఇటు చెడు.. రెండూ ఉన్నాయి. రజనీకాంత్ హీరోగా నటించిన వేట్టయాన్ సినిమాలో మలేషియా వాసుదేవన్ పాడినట్లుగా ఏఐ ద్వారా సృష్టించారు. ఇది వాసుదేవన్ కుటుంబం అంగీకారంతో జరిగింది. కానీ అన్ని సందర్భాల్లో ఇలాగే ఉండదు. కొందరు దురుద్దేశపూరితంగా కూడా వ్యవహరించే అవకాశం ఉంది. మంచి ఉద్దేశ్యంతో చేస్తే ఎలాంటి తప్పు లేదని గుర్తుంచుకోవాలి. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఏఐ ద్వారా ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. ఏఐను ఉపయోగించడంలో ప్రవర్తనా నియమావళి చాలా ముఖ్యం. ఏఐ మేకర్స్ కూడా ఇన్ బిల్ట్ డిటెక్షన్ ను తీసుకుని రావాలి. మీడియాకు చెందిన వారికి కూడా వీటిపై సరైన అవగాహన కల్పించాలి. డీప్ ఫేక్ విజువల్స్ ఉండే లోపాలను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన తీసుకుని రావాలి. హైవ్, హియా వంటి డీప్ ఫేక్ టూల్స్ గురించి తెలియజేయాల్సి ఉంటుంది. సోషల్ మీడియా దిగ్గజాలు, ప్రభుత్వాలు, ఫ్యాక్ట్ చెకర్స్ కలిసి పోరాటం చేస్తేనే డీప్ ఫేక్ తో సమస్యలను అడ్డుకోడానికి వీలవుతుంది.

# ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు


**న్యూఢిల్లీ,నవంబర్ 30:** నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. బలమైన ఈదురుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం సాయంత్రం 7 గంటల వరకూ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఇండిగో సహా పలు విమాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఎయిర్‌పోర్ట్ మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణే లక్ష్యం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు

- పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే
- 5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం
- 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం
- ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా
- రాయలసీమను రతనాల సీమగా మార్చుతా
- రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టాం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు కేటాయించాం
- గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు ఉంటాయి
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం
- ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు
- నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి



**నేమకల్లు, నవంబర్ 30 :** అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తుపదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో డేగకన్ను ఉంచామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తామని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటాయని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తాచెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందిని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ఇంటి కి వచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడు గుతామని అన్నారు. ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు.



## ఎంపీ హోదాలో
# వయనాడ్‌కు ప్రియాంకాగాంధీ

### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**తిరువనంతాపురం, నవంబర్ 30 :** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

# మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు



**హైదరాబాద్, నవంబర్ 30 :** సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. 'మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్సిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

# వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ



**ఢాకా, నవంబర్ 30 :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢిల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢిల్లీలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయి. ఇక ఢిల్లీలో గాలినా ణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోదైం ది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. వాయు కాలుష్యంతోపాటు ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. కన్నౌట్ ప్రాం తం, ఇండియా గేట్, ఆనంద్ విహార్ ప్రాంతాలను పొగమంచు కమ్మేసింది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# ఏపీలో 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

- రెండు నెలలది కలిపి పంపిణీ చేస్తున్న అధికారులు
- సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ వెల్లడి




**అమరావతి, నవంబర్ 30 :** ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 88 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయ్యిందని సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ చెప్పారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారికి ఇవాళ రెండు నెలలది కలిపి చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా గత నెల పించను తీసుకోలేకపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా 21,400 మంది ఉన్నారని తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతువులకు వెంటనే పింఛను మంజూరు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.భర్త చనిపోయిన వారికి మరుసటి నెల నుంచే వితంతు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇతర జిల్లాల్లో పింఛన్ పంపిణీ నెట్?వర్క్? కారణంగా నిదానంగా జరుగుతోందని అన్నారు. డిసెంబర్? 1 ఆదివారం అయినందున శనివారం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సెర్ప్ సీఈవో వీర పాండియన్ వెల్లడించారు. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# నేటి నుంచి ట్రాయ్ కొత్త రూల్స్ అమలు




ప్రతి నెల ప్రారంభంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. అవి ధరలు పెంపు లేదా తగ్గింపు అవ్వచ్చు. ఏదైనా నిభంధనలు, పాలసీలు, రూల్స్ మార్పులు ఇలా ఏదైనా అవ్వచ్చు. కానీ కీలక మార్పులు మాత్రం పక్కాగా ఉంటాయి. ఈ ఏడాది ఆఖరి నెలలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. కొన్ని అంశాలకు సంబంధించిన నిర్ణయాలను కొత్త నెల ప్రారంభం రోజునే అమలులోకే వస్తాయి. అయితే వచ్చే నెల కోసం పలు ఆర్థిక అంశాలపై కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి.దేశీయ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. అదే 'ట్రేసబిలిటీ రూల్' దీని ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ వంటి వాటిని అరికట్టేందుకు కమర్షియల్ మెసేజ్‌లను గుర్తించేందుకు కొత్త ఓటీపీ ట్రేసబిలిటీ రూల్‌లు తీసుకొస్తోంది. ఇకపై ఏపీకే ఫైల్స్ , మోసపూరిత మెసేజ్‌లు రాకుండా టెలికాం సంస్థలు వాటిని నిరోధిస్తాయి. అయితే, ఈ కొత్త రూల్స్ ద్వారా బ్యాంకింగ్ వంటి ముఖ్యమైన లావాదేవీల ఓటీపీలు ఆలస్యమవుతాయనే ఆందోళన పెరిగింది. కానీ, ట్రాయ్ నిభంధనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటామని, మీ సేవలు ఆలస్యం కాకుండా చూస్తామని స్పష్టం చేసింది. దీనితో ఫేక్ ఓటీపీలు రాకుండా ప్రజలు మోసపోకుండా ఉండడానికే ఈ కొత్త రూల్ తీసుకొచ్చారు. ఆధార్ అప్‌డేట్ చాయాలంటే రూ. 50 చెల్లించాలి. అది కేవలం గడువు తేదీ దాటితే, ఇటీవల యుఐడీఐ ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకోమని చెప్పింది. అందుకోసం డిసెంబర్ 14వ తేదీ వరకూ గడువుని ప్రకటించింది.



## తమిళనాడులో భారీ వర్షాల కారణంగా
# రహదారుల మూసీవేత
### విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం

**చెన్నై, బెంగుళూరు, నవంబర్ 30 :** నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహా బలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఫెంగల్ తుఫాను ప్రభావం తో తమిళనాడు, పుదుచ్చేరి వ్యాప్తంగా ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు రాజధాని చెన్నైతో పాటు సమీపంలోని చెంగల్‌పేట్, కాంచీపురం, తిరువ ళ్లూరు, మైలాడుతురై, నాగపట్నం, తిరువావూర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతా ల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షం, బలమైన గాలులకు విమాన కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు జిల్లాల్లో అన్ని పాఠశాలలు, కళాశాలలను నేడు మూసివేయాలని ఆదేశించింది. స్పెషల్ క్లాసెస్ వంటివి తీసుకోవద్దని, పరీక్షలు కూడా రద్దు చేయాలని స్పష్టం చేసింది. భారీ వర్షం హెచ్చరికలతో జిల్లాల్లోని కలెక్టర్లు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. ఇక భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజా రవాణా సేవలను సైతం ప్రభుత్వం నిలిపివేసింది.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణ రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
ఆదివారం
01 డిసెంబర్ 2024







# బీఆర్ఎస్ గురుకుల బాట

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- విద్యార్థుల దుస్థితి చూసి దుప్పట్ల పంపిణీ

ఉద్యమ కెరటం, నేరడిగొండ: బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం చేపట్టాలన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురుకుల బాట చేపట్టారు. పాఠశాలలోని వంట గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆహారం విషయంలో అధికారులందరు సీరియస్ గా ఉండాలని ఏ మాత్రం నాణ్యత తగ్గిన సహించేదిలేదని అన్నారు. ప్రధాన అంశంగా గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల చనిపోతున్న దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ నేతలు రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులాల్లో గురుకుల బాట చేపడుతున్నారు. గురుకుల పాఠశాలలో కనీసం ఆహారం సైతం నాణ్యతగా అందించట్లేదని గురుకుల బాట చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నందున 11 నెలల్లో మొత్తం 52 మంది విద్యార్థులు చనియారని ఇందులో 38 మంది ఫుడ్ ఫాయిజన్ వల్ల చనిపోయారని అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటం అందుకే బీఆర్ఎస్ గురుకుల బాటలో భాగంగా తన సొంత డబ్బులతో పిల్లలకు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహన ఉండాలి



ఉద్యమ కెరటం, తాండూర్: ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరం ఉందని తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, తాండూర్ సీఐ కే కుమారస్వామి అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కిష్టంపేట గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామములోని ప్రజలను సమావేశపరచి హక్కుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామములోని ఎస్సీ, ఎస్టీలను ఇతరులు కులం పేరుతో దూషించరాదని, ఎవరైనా దూషించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. గ్రామములోని ప్రజలందరూ కలిసిమెలిసి సోదర భావంతో జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఆర్ఐ సిహెచ్ అంజన్ కుమార్, కిష్టంపేట పంచాయతీ కార్యదర్శి ఉదయ్ రామ్ ప్రసాద్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# తిర్యాణిలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన దీక్ష




ఉద్యమ కెరటం, తిర్యాణి: విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలనే డిమాండ్ తో శనివారం తిర్యాణి మండల విద్యావనరుల కేంద్రం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ సంఘం తిర్యాణి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కానుగంటి రాజ్ కుమార్, అన్నం రాజేష్ లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎస్ఎస్ఏ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. విద్య రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా చాలీ చాలని వేతనాలతో ఎన్నో అవస్థలను ఎదుర్కొంటున్నామన్నారు. గత నవంబర్ లో ఎస్ఎస్ఏ ఉద్యోగులు వరంగల్ లో నిరసన చేస్తున్న సందర్భంలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తమకు న్యాయం చేయాలన్నారు. సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు మినిమం టైం స్కెల్ కల్పించాలని, తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సమ్మెకు వెళ్లక తప్పదన్నారు. కాగా, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొట్నాక ప్రవీణ్ కుమార్, జె శ్రీనివాస్, సాంబశివరావు, యశ్వంత్ రావు, యాదవ్ రావు, శ్రీనివాస్ రావు, భీంరావు లు నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎస్ఏ ఉపాధ్యక్షులు పుష్పలత, సహాయ కార్యదర్శి స్వప్న, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అడవిలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



ఉద్యమ కెరటం, తాండూర్: మాదారం సెక్షన్ పరిధిలో కిష్టంపేట గ్రామంలో శనివారం వన్యప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాద నివారణ గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ అడవిలో జంతువులను వేట చేయరాదు, పంటపొలాలకు విద్యుత్ తీగలు అమర్చకూడదని తెలిపినారు. అడవి జంతువుల వలన పశువులకు ప్రమాదం జరిగితే వెంటనే అధికారులు తెలుపాలని కోరారు. అడవిలో నిప్పు పెట్టరాదని, అడవి సమీప పంట చేనులో అగ్గి పెట్టరాదని దాని వలన అడవులకు నిప్పు అంటుకునే ప్రమాదం ఉందని, ఇప్పపువ్వు సేకరణ కోసం అక్కడ నిప్పు పెట్టరాదని, పశువుల కాపరులు కూడా అగ్గి పెట్టె తీసుకొని అడవిలో వెళ్లరాదన్నారు. అడవిలో రహదారుల వెంట బీడి మరియు సిగరెట్ తాగరదని, అడవి లో అగ్ని ప్రమాదాల వలన అడవి జంతవులకు ప్రమాదం జరుగుతుందని, కలపకు నష్టం కలుగుతుందని తెలిపారు. అడవిలో అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే అటవీశాఖ అధికారులకు తెలపాలని, అధికారులకు ప్రజలు సహాకరించి అడవులు కాపాడుకోవాలని తెలిపినారు. ఈ సదస్సులో మదారం బీట్ అధికారి సీహెచ్‌భాస్కర్, తాండూరు బీట్ అధికారి టీ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ ఒకటవ తేదీన విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని 739 పాఠశాలలలో సంబంధిత మండల విద్యాధికారుల ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా జిల్లాలోని 739 పాఠశాలలకు గాను 446 పాఠశాలలలో 17 కోట్ల 74 లక్షల రూపాయల నిధులతో పనులు చేపట్టి 90 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఒప్పంద పద్ధతిన 58 ఉపాధ్యాయ ఖాళీలలో 28 భర్తీ చేయడం జరిగిందని, డి. ఎస్. సి. ద్వారా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పని చేయుచున్న వారు రెగ్యులర్ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున ఏర్పడిన ఖాళీలతో పాటు క్యారీ ఫార్వర్డ్ ఖాళీలు త్వరలో నోటిఫికేషన్ ద్వారా నింపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో నాన్ టీచింగ్ ఖాళీలు 46 ఉన్నాయని, ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం మండల పరిధి యూనిట్ గా తీసుకొని సదరు మండల కమిటీ ద్వారా ఖాళీలు నింపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సన్న బియ్యం పథకం ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను చదువుతున్న విద్యార్థుల హాజర నమోదును ఫేస్ రికగ్నైజేషన్ ఆప్ ద్వారా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 15 మండలాలలో రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మోడల్ లైబ్రరీలు ప్రారంభించడం జరిగిందని, 106 మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో లైబ్రరీ రాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, 621 మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలు అందజేయడం జరిగిందని తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి మొబైల్ సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఇన్ స్పైర్‌లో ప్రోత్సాహక బహుమతి



ఉద్యమ కెరటం, తిర్యాణి: నవంబర్28, 29 తేదీల్లో జిల్లా స్థాయిలో జరిగిన ఇన్‌స్పైర్ మేళాలో తిర్యాణి జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థి కే శంకరమ్మ ప్రోత్సాహక బహుమతి సాధించింది. ఆమె 'మ్యాన్ హెూల్ అలర్ట్' ప్రాజెక్టు తయారు చేసింది. ఈ సందర్భంగా ఈ విద్యార్థినిని మండల విద్యాధికారి శ్రీ కే అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## విదేశీ విద్యా పథకం కోసం

# దరఖాస్తుల స్వీకరణ

జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి

ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ : 2024 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే అర్హత గల మైనార్టీ విద్యార్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఆర్.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ విద్యాలయాలలో 2024 సంవత్సరం (ఫాల్ సీజన్) ప్రవేశాలకు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు డిగ్రీ (ఇంజనీరింగ్) లో 60 శాతం మార్కులు, పి హెచ్.డి. కొరకు పి.జి. లో 60 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ దేశాలలోని విశ్వవిద్యాలయాలలో అన్ని అర్హత ప్రమాణాలు నెరవేర్చి ఆగస్టు 1, 2024 నుండి డిసెంబర్ 31, 2024 మధ్య కాలంలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆన్‌లైన్‌లో www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా డిసెంబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ సాయంత్రం 5 గం॥లోగా సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, జనవరి 20, 2025 లోగా దరఖాస్తు ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రైతులు వినియోగించుకోవాలి



ఉద్యమ కెరటం, నేరడిగొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణవేణి కోరారు. రైతు పండుగలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు పండగ కి సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా, అమిస్తాపూర్ గ్రామం నుండి రైతు పండగ సందర్భంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని మండల రైతులు వీక్షించారు. కార్యక్రమంనకు ముందుగా వ్యవసాయం లో సాంకేతిక సలహాలు సూచనలు గురించి విడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మండలం లోని వివిధ గ్రామ రైతు సోదరులు, పాక్స్ డైరెక్టర్ ఆడే వసంత్ రావ్, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్ , రూప్ సింగ్, నారాయణ్ రెడ్డి, యాదవురావు, కృష్ణ, ఏఇఓ లు సౌజన్య, జైపాల్, గజెందర్ శ్యామ్, మహేందర్, అపర్ణ, శశికాంత్ పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ రైతు సభ వీక్షణ

ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ): నర్సాపూర్(జీ) మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ రైతు రుణమాఫీ సభను వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామ్ చందర్ వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య రాజకీయ నాయకులు రైతులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
నిజం...నిర్భయం...నిష్పక్షపాతం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY


# గోలేటి ఓపెన్ కాస్ట్ త్వరగా ప్రారంభించాలి

**• ఆసిఫాబాద్ శాసనసభ్యులు**



**ఉద్యమ కెరటం, రెబ్బెన :** బెల్లంపల్లి ఏరియాలో గోలేటి ఓపెన్ క్యాస్ట్ ను వెంటనే ప్రారంభించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి కోరారు. శనివారం ఆమె గోలేటి లోని జనరల్ మేనేర్ కార్యాలయంలో బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్‌ని కలిసి ఓపెన్ కాస్టు పరిస్థితులపై చర్చించారు. ఫారెస్ట్ భూమి క్లియరెన్స్ కాక ఓపెన్ కాస్ట్ ఆలస్యం అవుతున్నదని జీఎం తెలిపారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులతో తాను కూడా చర్చిస్తానని, వీలైనంత తొందరగా పర్మిషన్లు రావడానికి కోసం అవసరమైతే అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తుతానని అన్నారు . బెల్లంపల్లి ప్రాంతంలో గోలేటి ఓపెన్ కాస్ట్, ఎంవీకే 3 ఓపెన్ కాస్ట్ ప్రారంభమైతే ఈ ప్రాంతంలో పర్మినెంట్ కార్మికులకు , ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయని అందుకే తొందరగా ఓపెన్ కాస్ట్ ను ప్రారంభించడానికి కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని శనివారం ఎంపీడీవో గౌరీ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల పరిసరాలు, తరగతి గదులను, సిక్ రూములు, టాయిలెట్స్ పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన వస్తువుల వివరాలను తెలుసుకున్నారు. వాటిని పరిశీలించి ఎక్స్‌పైరీ డేట్ చూశారు. ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిన పదార్థాలను విద్యార్థులకు ఇవ్వొద్దని సిబ్బందికి సూచించారు. వంటను హైజనిక్ పద్ధతిలో వండాలని, వంటగదిని శుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించాలని సూచించారు. బయటి తినుబండారాల నుంచి విద్యార్థులను దూరంగా ఉంచాలి అన్నారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసినారు. విద్యార్థుల హాజరు శాతం, స్టోర్ రిజిస్టర్, టెస్ట్ రిజిస్టర్, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించినారు. దీర్ఘకాలంగా పాఠశాల రాని విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సెలవు పై వెళ్లి వచ్చే విద్యార్థులను వద్ద ఇంటి నుండి తీసుకువచ్చిన తినుబండారాలను తీసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు జంక్ ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకో కుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల పుట్టినరోజు సందర్భంగా పాఠశాలల్లో బయట బేకరీల నుంచి తీసుకొచ్చిన వస్తువులను అవాయిడ్ చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుటకు వైద్యులు క్రమం తప్పకుండా వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో వైద్యులు వచ్చిన తేదీలను తెలుపవలసిందిగా కోరారు సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా పాలన అధికారికి నివేదించనున్నట్లు తెలిపారు. ఇది పాలన అధికారి ద్వారా అందిస్తున్న ఆదేశం అని దీనిని బెకాతరు చేస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. వీరితో పంచాయతీ కార్యదర్శి తుకారం, ఏ హెచ్ ఎస్ హెచ్ ఎం శ్రీనివాస్, కేజీబీవీ ఎస్ఓ అరుణ మరియు సిబ్బంది ఉన్నారు.

## రైతు విజయోత్సవ సభ వీక్షణ



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మండల రైతులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభలను వీక్షించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపినారు. ప్రభుత్వం వచ్చినా సంవత్సరం కాలంలోపే రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా రైతు భరోసాను కూడా త్వరలో రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో రుణమాఫీ రాలేని రైతులకు త్వరలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపిన ఆయన నేడు కొంతమంది రైతుల ఖాతాలో రుణమాఫీ డబ్బులను వేయడం జరిగిందని అన్నారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని రైతులకు సూచించారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వరి పంటపై సన్నం వడ్లకు 500 బోనస్ ను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీవర్ధన్, వ్యవసాయ క్షేత్ర సహాయకులు శ్రీధర్, మీనా, మాజీ ఎంపీటీసీ లంగారి శ్రీనివాస్, వ్యవసాయ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ దందెర ఇస్తారి, నాయకులు దోగుంట శైలేష్ చారి, గుమ్మల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ విధులపై విచారణ జరిపించండి



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని తలాయి గ్రామపంచాయతీలో ఐదు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులు దుర్వినియోగం అయినట్లు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రాయుడు సంస్థ సభ్యులు ఆరోపించారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో గౌరీశంకర్‌కు వినతి పత్రం ఇచ్చారు. జీపీలో రూ.15 లక్షల వరకు నిధులు దుర్వినియోగమైనట్లు తమ వద్ద సమాచారం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి కంటే నిధుల దుర్వినియోగమే అధికమని అన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని కోరారు. మారుమూల గ్రామంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీడీవో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి జలపతి, లంగారి సంజీవ్, పానెం సురేష్, లంగారి సతీష్, రాజ్ కుమార్, జునుగారి మహేష్, ఆరెపల్లి వెంకటేష్ తదితరులున్నారు.

## లక్ష్మి కుటుంబానికి పరామర్శ



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామం పులి దాడిలో మరణించిన మోర్లే లక్ష్మి కుటుంబ సభ్యులను మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావ్ పరామర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అడవి అధికారుల నిర్లక్ష్యం వల్లే శుక్రవారం తమ ఆడబిడ్డ మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తుందని, ఈ మధ్య ఫుడ్ పాయిజనింగ్ వల్ల చనిపోయిన విద్యార్థి శైలజ విషయం, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసారని విమర్శించారు. మృతురాలు లక్ష్మి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. త్వరగా పులిని పట్టుకొని సురక్షిత ప్రాంతానికి తరలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్న నిర్లక్ష్యం వహిస్తున్న ఫారెస్ట్ అధికరణ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాస్తారోకోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఫారెస్ట్ ఆఫీసు ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఐకు కార్మిక సంఘం సన్మానం



**ఉద్యమ కెరటం, నిర్మల్ :** నిర్మల్ బిల్డింగ్ పెయింటింగ్ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్మల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ప్రవీణ్ కుమార్‌కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్ విలాస్ , ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా రమేష్ , యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి సాయన్న కుమార్ , ప్రకాష్ యూనియన్ కోశాధికారి నసీర్ , ఉపాధ్యక్షులు మసీర్, సహాయ కార్యదర్శి అజయ్ , సలహాదారులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యత అందరిదీ

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ఉద్యమ కెరటం, నిర్మల్ :** పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని నిర్మల్‌కలెక్టర్ అభినవ్‌తెలిపారు. శనివారం పట్టణంలోని శ్యామ్ ఘడ్ కోట ధర్మసాగర్ చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. శ్యామ్ ఘడ్ కోట వద్ద చేపట్టనున్న ఫుట్ పాత్ రోడ్డు వెడల్పు విద్యుత్ దీపాల ఏర్పాటు పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రదేశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని పలు చారిత్రాత్మక ప్రదేశాలను దశలవారీగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు . హైమస్ లైట్లను ఏర్పాటు చేసి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలన్నారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ధర్మసాగర్ చెరువు మినీ ట్యాంక్ బండ్ ను కలెక్టర్ పరిశీలించారు. మినీ ట్యాంక్ బండ్ ను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మురికినీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకోవాలని , వాహనాల పార్కింగ్ కు స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ , మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ హరి భువన్ , నిర్మల్ అర్బన్ తహసిల్దార్ రాజు , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ అధికారులకు మనుబోతు అప్పగింత

**ఉద్యమ కెరటం, ఇచ్చోడ:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని ముక్రా(బీ) గ్రామంలో మాజీ సర్పంచ్ ఏ మారుతీ పంట చేనులో మనుబోతు గాయాలతో కనిపించింది. పొలంలో పని చేసే బాలు గాయపడ్డ మనుబోతు పిల్లను చూసి, వెంటనే యజమానికి చెప్పాడు. ఆయన ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దానిని బీట్ ఆఫీసర్ బైరు బాయి, గంగామణికి అప్పగించారు. మనుబోతు పిల్లకు వెటర్నరీ డాక్టర్‌తో చికిత్స చేయించి, మావల పార్క్‌కు పంపినట్టు ఇచ్చోడ ఫారెస్ట్ రేంజ్ అధికారి పుండలిక్ తెలిపారు.

# గురుకులాల వసతులపై చర్చకు సిద్ధమా!

**అభివృద్ధి చేస్తే బోథ్ శాసనసభ్యులు చర్చాకు రావాలి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**



**ఉద్యమ కెరటం నేరడిగొండ :** గత పది సంవత్సరాలు గురుకుల విద్యాలయాలను అంధకారంలో నేట్టి నేడు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ గురుకులలా బాట పట్టిందని, చంపిన వాడే సంతాప సభ పెట్టినట్టు ఆ పార్టీ వైఖరి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ఎద్దేవ చేశారు. 10 సంవత్సరాలలో ఈఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ప్రచారం కోసం మౌలిక వసతులు కల్పించకుండా అద్దె భవనాల్లో గురుకులాలు ప్రారంభించి, చాలీచాలని వసతులతో, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది లేకుండా గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర పన్ని, నేడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పది నెలల్లోనే గురుకులాల విద్యార్థులకు 75శాతం మెస్ చార్జీలు పెంచిన ఘనత రేవంత్ రెడ్డిది అని, సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను ప్రతి నియోజకవర్గానికి ఒకటి ప్రారంభిస్తూ 25 వేల మంది విద్యార్థులకు విద్యా అవకాశాలను సుగుమం చేస్తున్నామన్నారు. ఇవి కానరాకుండా ఎక్కడో జరిగిన సంఘటనను బూచి చూయించి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక శాసనసభ్యులు నేరడిగొండ జడ్పిటిసి గా ఉన్న సమయంలో నేరేడుగొండ కేజీబీవీలో జరిగిన సంఘటన ఏం సమాధానం చెప్తారో, దమ్ముంటే తెలంగాణలో గురుకుల విద్యాసంస్థల పది సంవత్సరాల అభివృద్ధిని తమ ప్రజా ప్రభుత్వం 11 నెలల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని, స్థలం, సమయం చెప్పి బోథ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రావలసిందిగా సవాల్ విసురుతున్నామన్నారు.

## కార్యాలయానికి బీరువా అందజేత

ఉద్యమ కెరటం, నేరడిగొండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి బీరువాను తహసీల్దార్‌ఎంఏ కలీంకు అందజేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీరువా అవసరం ఉందని చెప్పగానే, వెంటనే స్పందించి బీరువా అందించడంపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందించారు. ఇలా ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా, తానున్నంటూ భరోసా కల్పిస్తూ ఆ యువ నాయకుడు ముందుకెళ్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడని పలువురు ఆయనను మెచ్చుకున్నారు.



ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
ఆదివారం
01 డిసెంబర్ 2024





# చిన్నారుల ప్రాణాలు పోయినా మారరా..!

- మారని వసతిగృహాల సిబ్బంది
- కఠిన చర్యలు లేకపోవడంతోనే నిర్లక్ష్యం
- వరుసగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలతో కూడా చలనం లేని వైనం

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** వసతి గృహాలలో విద్యార్థుల ప్రాణాలు పోయిన వసతి గృహాల నిర్వాహకుల తీరు మారడం లేదు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలం మొగడ్ దగడ్ ఆశ్రమ పాఠశాలలో పప్పునకు బదులుగా నీళ్ల సాంబారు, కుళ్లిన కోడిగుడ్లు, పాడైపోయిన ఆలుగడ్డలు అడిషనల్ కలెక్టర్ తనిఖీల్లో బయటపడడం దీనికి నిలువెత్తు నిదర్శనం. ఇటీవలే ఫుడ్ పాయిజన్ తో జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 60 మందికి పైగా విద్యార్థినులు అస్వస్థతకు గురై ఒక విద్యార్థిని మృతి చెందింది. ఈ ఘటన మరువక ముందే జిల్లాలో వసతి గృహంలో కుళ్లిన కోడిగుడ్లు, పాడైపోయిన ఆలుగడ్డలు చూస్తే నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం గమనార్హం. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమా? నిర్వాహకుల నిర్లక్ష్యమా ..? అర్థం కాని పరిస్థితి ఉంది. సాక్షాత్తు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ వరుసగా వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నప్పటికీ వసతిగృహాల నిర్వహకులలో చలనం ఉండకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వసతిగృహాల నిర్వాహకులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డీవైఎఫ్ఐ, టీఏజీఎస్, కేవీపీఎస్‌సంఘాలు మండిపడుతున్నాయి. విద్యార్థుల



ప్రాణాలతో చెలగాటమాడుతున్న మొగడ్ దగడ్ ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేయాలని శనివారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొగడ్ దగడ్ ఆశ్రమ పాఠశాలలో మెనూ పాటించకుండా ఇష్టారాజ్యంగా నాసిరక సరుకులు ఉపయోగిస్తున్నారని, వెంటనే కలెక్టర్ స్పందించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ, కేవీపీఎస్‌జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ ఉన్నారు.



# తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల సమావేశం



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** కాగజ్ నగర్ కోసిని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ కారుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షులు కాసర్ల శ్రీశైలం సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తెలంగాణ ఉద్యమ కారులు న్యాయం మరియు ఆత్మగౌరవం కోసం భవిష్యత్తులో ప్రభుత్వాల పై తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అనేక ప్రయోజనాల వెనుక ఉద్యమ కారుల కృషి ఉన్నది, కానీ ఇంకా అనేక సవాళ్లు ఎదురుగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వాలు ప్రజల ఆశయాలను దృష్టిలో ఉంచుకొని న్యాయమైన చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.రాష్ట్ర కమిటి విస్తరణలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీఆర్ఎస్ మోయిన్ గారిని రాష్ట్ర కోశాధికారి గా, సీపీ రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ అధికారికంగా ప్రకటించారు. కొత్తగా నియమితులైన టీఆర్ఎస్ మోయిన్, సీపీ రాజ్ కుమార్ కు పార్టీ నేతృత్వం, కార్యకర్తల మధ్య నూతన చైతన్యాన్ని నింపడానికి, రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావడానికి మంచి అవకాశం కల్పిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండు గురేశ్యామ్ రావు, బిఆర్ఎస్ ట్రెండ్ యునియన్ జిల్లా కన్వీనర్ అంబాల ఓదెలు, ఉద్యమ కారులు గొగర్ల కన్నయ్య, శోభన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల పదవి విరమణ




**ఉద్యమ కెరటం, మందమర్రి:** మందమర్రి ఏరియాలో గల ఎల్లందు క్లబ్లో శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ సూపరిండెంట్ సాంబశివరెడ్డి పర్చేస్ డిపార్ట్మెంట్ ఆఫీస్ సూపరిండెంట్ దామోదర్ పదవి విరమణ పొందగా వారిని స్థానిక జనరల్ మేనేజర్ జి దేవేందర్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యమని విరమణ పొందుతున్న అధికారులను ఉద్దేశించి ఆయుర్ ఆరోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో డీజీఎం ఈఎన్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయం సీనియర్ అధికారులు, హెచ్ఓడీలు సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిని కాపాడుకుందాం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** అడవిని రక్షించుకొని భావి తరాలను కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ రక్షణ కమిటీ సమావేశానికి జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, అదనపు ఎస్పి ప్రభాకర్ రావు, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావుతో కలిసి పోలీస్, రెవెన్యూ, అటవీ, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ భావి తరాలకు ముఖ్యమని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా అటవీ సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అడవులను రక్షించాలని, అక్రమ ఆక్రమణ జరగకుండా కాపాడాలని, అక్రమ స్మగ్లింగ్ అరికట్టాలని అన్నారు. విద్యుత్ తీగలను అమర్చి వన్య ప్రాణులకు హాని కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ ప్రాంతంలో పంటలను కాపాడుకోవడానికి రెట్కతులు విద్యుత్ తీగలను అమర్చడంతో కొన్ని సందర్భాలలో రైతులు , కూలీలకు హాని కలుగుతుందని, నియంత్రణ దిశగా చర్యలు తీసుకొని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో పులులు సంచరిస్తున్నందున అప్రమత్తత చర్యలు తీసుకోవాలని, వాటి బారిన ప్రజలు పడకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకు అడవిలో ఆకుల వలన మంటలు వ్యాపించి చెట్లు కాలిపోకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. వెదురు మొక్కలను పెంచేందుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని, పశువుల మేత కొరకు అడవిలో అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డి. ఎస్. పి. కరుణాకర్, జిల్లా గ్రామీణాభృద్ధి అధికారి దత్తారాం, అదనపు గ్రామీణాభృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా పశు సంవర్ధక అధికారి సురేష్, తహసిల్దార్లు, ఎఫ్. ఆర్. ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద పులి దాడి కి ఇంకా ఎంత మంది ప్రాణాలు పోవాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కుమురం భీం జిల్లా కమిటీ**

**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** జిల్లా ఫారెస్ట్ అధికారులు ఉన్నతాధికారుల మెప్పు పొందడం కోసం పెద్దపులులను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కుమురం భీం జిల్లా కమిటీ ఆరోపిస్తుంది.నిన్న పులి దాడిలో కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మొర్లే లక్ష్మి మరణించి 24 గంటలు గడవకముందే సిర్పూర్( టి )మండలం దుబ్బగూడలో పత్తి ఎరుతున్న రైతు రౌతు సురేష్ పైన పెద్ద పులి దాడి చేయడం జరిగింది.అయిన ఫారెస్ట్ అధికారుల నుంచి ఎటువంటి చలనం లేకపోవడం బాధాకరం జంతువుల ప్రాణాలకు ఇచ్చినటువంటి విలువ మనుషుల ప్రాణాలకు ఇవ్వడం లేదు. ఈ ప్రాంతంలో తిరుగుతున్న పెద్దపులిని వెంటనే బంధించి తడోబా పులుల సంరక్షణ ప్రాంతానికి తరలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా పెద్దపులి దాడిలో గాయపడిన రైతుకు మెరుగైన వైద్యం అందేలా చూసి తన ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. పెద్దపులి సంచరిస్తున్నప్పుడు ప్రజలకు సూచనలు చేయాల్సిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చాలా అలసత్వంగా ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే




ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పులిని పట్టుకోవడం కోసం నైపుణ్యం కలవారిని పిలిపించి దానినిబంధించాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా అడవి జంతువుల బారిన పడి మ-రణిస్తున్న కుటుంబాలకి తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షలు ఎక్స్గ్రేషియా , 5 ఎకరాల సాగు భూమి, ఇంట్లో ఒకరికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కాకుండా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా జీవో తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.పరమర్శించిన వారిలో కూశన రాజన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి,ముంజం ఆనంద్ కుమార్ సీపీఎం సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్. సిహెచ్ సాయి కృష్ణ, వి సాయి,సిపిఎం నాయకులు ఉన్నారు.

# ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY





# హ్యాపీ బర్త్ డే సర్

## కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పుట్టినరోజు సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో ఎమ్మెల్యే కోవా లక్ష్మి కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. డిఆర్ఓ లోకేశ్వర్ రావు, మాజీ జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, ప్రజా సంఘాల నాయకులు దుర్గం దినకర్ , కార్తీక్ , మాలాశ్రీ, రాజేందర్ వివిధ శాఖల జిల్లా ఉన్నత అధికారులు ,డిపిఆర్ఓ సంపత్ కుమార్, మీడియా ప్రతినిధులు , మండల స్థాయి అధికారులు , కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

### ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

వెంకటేష్ దోత్రే జన్మదిన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎండి అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా , పార్టీ నాయకులు నిసార్, జాకీర్ హుస్సేన్ , సుధాకర్ తదితరులు ఉన్నారు.

### వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రె కుటుంబ సమేతంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శిరేష్, నరేష్, శేఖర్, శ్రీనివాస్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ కమిటీ కలెక్టర్ దంపతులను ఆంజనేయస్వామి చిత్రపటంతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ధర్మపురి వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ చారి , గుండా వెంకన్న, పిన్న వివేక్, డాక్టర్ రమేష్, ఎకరాల శ్రీనివాస్, డాక్టర్ మధు, గడ్డల వెంకన్న, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.







# ఇద్దరు బాధితులకు మొబైల్ ఫోన్స్ అప్పగింత

**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు బాదితులకు శనివారం కాగజ్‌నగర్ టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్, ఎస్ఐ సుధాకర్ మొబైల్ ఫోన్లను వారికి అప్పగించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ పట్టణం బాలాజీనగర్ కు చెందిన కొండపర్తి శ్రీనివాస్, తండ్రి: కిష్టయ్య, కాగజ్‌నగర్ మండలం బాలాజీ అనుకోడకు చెందిన తాల్లపల్లి జయవర్ధన్, తండ్రి: విజయ్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం కాగజ్‌నగర్ లో తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అట్టి మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని, మొబైల్స్ ను స్వాధీనపరచుకుని ఈరోజు బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా, లేదా దొంగలించబడినా వెంటనే దగ్గరిలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, అలాగే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేస్తే త్వరగా పోగొట్టుకున్న మొబైల్స్ దొరికే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యాలయంలో ఎస్సై సుధాకర్, బాధితులు ఉన్నారు.

# పలువురికి చారులత రాథోడ్ పరామర్శ



**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** ఉట్నూర్ మండలం లోని పలువురిని మాజీ జడ్పీటీసీ చారులత రాథోడ్ పరామర్శించి ధైర్యం కల్పించారు. ఉట్నూర్ లోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన మంగలి నారాయణ సతీమణి ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న చారులత మృతదేహాన్ని తిలకించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అలాగే శ్యామ్‌నాయక్ తండా, శంకర్ తండాలో పర్యటించి ఇటీవలే మరణింణించిన జాదవ్ బిక్కు, జాదవ్ దూరి బాయి గార్ల కుటుం బ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనీస సౌకర్యాలు కల్పించాలి

### తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందుర్ పుష్ప రాణి



**ఉద్యమ కెరటం,ఉట్నూర్:** కనీస సౌకర్యాలు అయిన కల్పించాలని ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్తాను తుడుందెబ్బ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పెందుర్ పుష్ప రాణి వారిని కలిసి కోరారు. ఈ సందర్భంగా పెందుర్ పుష్ప రాణి మాట్లాడుతూ ఇంద్రవెల్లి మండలం హర్కపూర్ గ్రామ పంచాయతీ మామిడి గూడ (జి) గ్రామంలో కనీసం త్రాగడని త్రాగు నీరు లేక అక్కడి ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారని అదే విధంగా ఎప్పుడు నడిచే ప్రాంతం కాబట్టి రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి అని అన్నారు. కావున ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో పిఓ కుష్బూ గుప్తా గారిని కలిసి గ్రామంలో ఒక బోర్ వెయ్యాలని తాత్కాలిక రోడ్డు సౌకర్యం కలిపించాలని కోరుతూ గ్రామ పటేల్ రాముతో కలిసి వినతి పత్రం సమర్పించారు. పిఓ సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ విద్యార్థి సంగం నాయకులు కోటేశ్ గ్రామ ప్రజలు ఇంద్రు. సంతోష్. ప్రభు. రామారావు. జుగాది రావు. హిరమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన




**ఉద్యమ కెరటం, సిర్పూర్ యూ:** కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యూ మండల కేంద్రం లోని కెజిబివి బాలికల విద్యాలయంలో సూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికట్టడం, బాల్య వివాహాలు జర్గ కుండా చూడడం జరుగుతుందని సూర్ సంస్థ మండల కో ఆర్డినెటర్ టీ ప్రభు అన్నారు. అలాగే మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీలో బాల్య వివాహాల వ్యతిరేకం గా ప్రతిజ్ఞ చేయించారు . బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల పై అవగాహన కల్పిస్తూ, చిన్న వయస్సులో పెళ్లికి ఒప్పుకుంటే 1098 నెంబర్ కి కాల్ చేసి చెప్పాలి అని తెలిపారు. ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏస్ఓ పడల స్వప్న ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త ఆలోచనలే ప్రగతికి సోపానాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ఉద్యమ కెరటం, మందమర్రి :** విద్యార్థుల కొత్త ఆలోచనలే దేశ ప్రగతికి సోపానాలని దేశ భవిష్యత్తుకు వారే వారసులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం మంచిర్యాల జిల్లాలోని ట్రినిటీ పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలోభాగంగా పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డులు 2023-24 ప్రదర్శన కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా విద్యాధికారి యాదయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తరగతులకు అవసరమే ఉపాధ్యాయుల నియమాకాన్ని చేపట్టి విద్యార్థులకు కార్యచరణ ప్రకారం విద్యాబోధన కృషి చేసిందని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు విద్యార్థులు సృష్టించాలని వారిని ప్రోత్సహించే దిశలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి లో అత్యుత్తమ ప్రతిభగల విద్యార్థులను ఎంపిక చేసి వారి ఆవిష్కరణను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు గుర్తింపు రావడంతో పాటు నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో చదువుతోపాటు ప్రజలకు ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలు చేయాలని వారు తెలిపారు కొత్త ఆలోచనలే దేశ ప్రగతికి కొత్త బాటలు వేస్తాయని నేటి విద్యార్థులే తోనే రేపటి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని చదువుతోపాటు సైన్స్ వినియోగించి కొత్త కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శనలు జరుగుతున్నాయని సమాజంలో సామాన్యులకు సరైన పరిష్కారం చూపు విద్యార్థుల ద్వారా ఆవిష్కరించిన వస్తువులతోగుర్తింపు వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజమేలు కోసం విద్యార్థుల్ని ఆలోచింపజేయాలని వారికి ప్రోత్సాహాన్ని కల్పించాలని కోరారు. కొత్త కొత్త ఆలోచనలతో విద్యార్థులు చెడు మార్గం వైపు పోకుండా ముందుకు సాగాలని వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు తో అందర్నీ ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ పాఠశాల యజమాన్యం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** నేటి నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని,జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికలను డాక్యుమెంటరీ ద్వారా సమర్పించాలని ఆదేశించారు. కూడళ్లలో, జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీల, నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్డిఓ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌ప్రవీణ్‌పై మంత్రి సురేఖ ఆరోపణలు సమంజసం కాదు

### ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి నరేందర్



**ఉద్యమ కెరటం, కాగజ్‌నగర్:** గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలలో ఆర్ఎస్పి కుట్ర ఉందని మంత్రి కొండ సురేఖ చెప్పడం సిగ్గుచేటని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి నరేందర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో అసలు ఫుడ్ పాయిజన్ జరుగుతుందని నాసిరక సరుకులు సరఫరా చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపించకూడదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. వసతి గృహాలలో విద్యార్థినిలు ప్రాణాలపై లేని శ్రద్ధ రాజకీయాలపై ఉందని అన్నారు. వెంటనే కొండ సురేఖ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు క్షమాపణ అడగాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనాలు చేపడతామని హెచ్చరించారు.

# రెండో టెస్టుపై సర్వత్రా ఆసక్తి

- అడిలైడ్ వేదికగా జరగనున్న రెండో టెస్టు
- పట్టుదలతో పింక్ బాల్‌తో భారత్ ప్రాక్టీస్
- మొదటి రోజు ఆటకు వరుణుడు ఆటంకం



అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో దుమ్మురేపింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టించింది. అదే జోరును పింక్ బాల్‌తో జరిగే రెండో టెస్టులోనూ చూపించాలని టీమిండియా పట్టుదలతో సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్‌తో రెండు రోజుల డే/నైట్ ప్రాక్టీస్ మ్యాచ్‌కు సిద్ధమైంది. శనివారం నుంచి ఈ వార్మప్ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. కానీ మొదటి రోజు ఆటకు వరుణుడు ఆటంకం కలిగించాడు. వర్షం కారణంగా తొలి రోజ ఆట పూర్తిగా రద్దయింది. ఈ నేపథ్యంలో మిగిలిన రెండో రోజు ఆటను వన్డేగా నిర్వహించనున్నారు. పింక్ బాల్‌తో టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ సాధన జరగడం కోసం వన్డే తరహాలో మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు సమాచారం. గులాబీ బంతితో నాలుగేళ్ల క్రితం ఆస్ట్రేలియాతో భారత్ తలపడిన అడిలైడ్ టెస్టు ఫలితం టీమిండియా అభిమానులకు ఓ పీడకల. ఈ మ్యాచ్‌లో భారత్ 36 పరుగులకు ఆలౌటై అపకీర్త మూటగట్టుకుంది. ఈ క్రమంలో డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగానే జరగనున్న రెండో టెస్టుపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. మరోవైపు భారత్ పట్టుదలతో పింక్ బాల్‌తో ప్రాక్టీస్ చేస్తోంది. ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ 11తో జరిగే వార్మప్ మ్యాచ్‌ను సద్వినియోగం చేసుకోవాలని భావించింది. కానీ తొలి రోజు ఆట వర్షార్పణం అయ్యింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9.10 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌ను అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. హాట్ స్టార్‌తో పాటు స్టార్ స్పోర్ట్స్ ఛానెల్స్‌లో ఈ మ్యాచ్ లైవ్ రానుంది.

**భారత జట్టు:** కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్(కీపర్), ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా(కెప్టెన్), మహమ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, సర్ఫరాజ్ ఖాన్, ప్రసిధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, అభిమన్యు ఈశ్వరన్

**ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్:** జాక్ ఎడ్వర్డ్స్(కెప్టెన్), చార్లీ అండర్సన్, మహిల్ బియర్డ్‌మన్, స్కాట్ బోలాండ్, జాక్ క్లేటన్, ఎయిడన్ ఓ కోన్నర్, ఓలీ డేవిస్, జయ్‌డెన్ గుడ్విన్, సామ్ హర్పర్, హన్నో జాకోబ్స్, సామ్ కోన్‌స్టాస్, లాయ్ పోప్, మాథ్యూ రేన్‌షా, జేమ్ ర్యాన్.



## గంభీర్ చాలా ఖరాఖండి మనిషి

### గంభీర్‌కు మద్దతుగా అజయ్ జడేజా కీలక వ్యాఖ్యలు

టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరుపై ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం సరైనదని కాదని మాజీ క్రికెటర్ అజయ్ జడేజా అన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. రాహుల్ ద్రవిడ్ అనంతరం శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. అయితే కోచ్‌గా గంభీర్ హయాంలో భారత్ కోరుకోని రికార్డులు నమోదు చేసింది. న్యూజిలాండ్ చేతిలో మూడు టెస్టుల సిరీస్‌ను వైట్ వాష్‌కు గురైంది. 91 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురికావడం ఇదే తొలిసారి. అంతేగాక శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్‌ను టీమిండియా 0–2తో కోల్పోయింది. ఈ క్రమంలో గంభీర్ వ్యూహాలు–పనితీరుపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. టెస్టు ఫార్మాట్‌కు కొత్త కోచ్‌ను నియమించాలనే డిమాండ్ వినిపించింది. కానీ ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టులో టీమిండియా 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంతో గంభీర్ విమర్శలు తగ్గాయి. కాగా, గంభీర్‌కు మద్దతుగా అజయ్ జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్నెల్ల కాలంలోనే గంభీర్ పని తీరుపై ఓ అంచనాకు రావడం సరైనది కాదని, అలా చేస్తే అన్యాయమే అని పేర్కొన్నాడు. ఇంత తక్కువ కాలంలో ప్రజలు అతన్ని జడ్జ్ చేయడం సరికాదని తెలిపాడు. ఆటలో కొన్ని దశలు ఉంటాయని, ప్రతి మ్యాచ్‌లో కొన్నిసార్లు గెలుస్తాం, మరికొన్ని సార్లు ఓడిపోతామని తెలిపాడు. అతను చాలా ఖరాఖండి మనిషి అని, ప్రజలు కోరుకునే ఫలితాన్ని సాధిస్తాడని చెప్పాడు. కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి భారత జట్టుతో చేరడం గురించి అజయ్ జడేజా మాట్లాడాడు. రోహిత్ చేరిక టీమిండియాను మరింత బలోపేతం చేస్తుందని అన్నాడు. రోహిత్ నాయకుడు అని, క్లిష్టపరిస్థితుల్లో జట్టుతో తోడుగా నిలిచాడని, ఇప్పుడు గెలుపు బాట పట్టిన జట్టుతోనూ హిట్ మ్యాన్ ఉంటాడని తెలిపాడు. రోహిత్ రాకతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆందోళన చెందట్లేదని, అతను ఎక్కడ బ్యాటింగ్ చేసినా టీమిండియాకు బలమే అని పేర్కొన్నాడు. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు దూరమైన రోహిత్ రెండో టెస్టు నుంచి టీమిండియాకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.

# భారత ప్లేయర్‌ను చూసి నేర్చుకోండి

### ఆస్ట్రేలియాకు పాంటింగ్ సూచనలు



పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అనంతరం కొండంత లక్ష్యాన్ని ఛేదించలేక బ్యాటర్లు చతికిలపడ్డారు. ఈ నేపథ్యంలో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టులో విజయం సాధించి అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఆస్ట్రేలియా ఉవ్విళూరుతోంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే రెండో టెస్టు ముంగిట ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్‌కు ఆ దేశ దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ కీలక సూచనలు చేశాడు. విరాట్ కోహ్లి ఆటను చూసి బ్యాటింగ్ చేయాలని అన్నాడు. "పెర్త్ టెస్టులో అందరు బ్యాటర్లలో లబుషేన్ ఎక్కువ తడబడిన ట్లు అనిపించింది. పటిష్టమైన బౌలింగ్ దళం, కష్టత రమైన వికెట్ అని అర్థం చేసుకోవచ్చు. కానీ అతను సత్తాచాటడానికి ప్రయత్నించాల్సింది. విరాట్ కోహ్లి తన ఆటను నమ్మాడు. తొలి ఇన్నింగ్స్‌లో కంటే రెండో ఇన్నిం గ్స్‌లో భిన్నమైన ఆటగాడిగా కనిపించాడు. ప్రత్యర్థిని ఎదుర్కోవడం కంటే తప్పించుకుంటూ తన బలాన్ని నమ్మాడు. లబుషేన్–స్మిత్ కూడా అలానే ఆడాలి. సత్తాచాటడానికి తమ సొంత మార్గాల్ని కనుగొని ఆడాలి. బుమ్రా వంటి బౌలర్లను ఎదుర్కోవడానికి మార్గాలు అన్వేషించాలి. వాళ్లపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించాలి" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు.



## షాజైబ్ ఖాన్ రికార్డు శతకం..

అండర్ 19 ఆసియా కప్ 2024లో భాగంగా శనివారం షార్జా వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో భారత్‌కు పాకిస్థాన్ 282 పరుగుల సవాలైన లక్ష్యం నిర్దేశించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాక్ నిర్ణీత 50 ఓవర్లలలో ఏడు వికెట్లు కోల్పోయి 281 పరుగులు చేసింది. ఓపెనర్ షాజైబ్ ఖాన్ భారీ శతకం సాధించాడు. 147 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో షాజైబ్ అరుదైన రికార్డులు నెలకొల్పాడు. యూత్ వన్డేల్లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన పాకిస్థాన్ బ్యాటర్‌గా షాజైబ్ ఖాన్ రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు కమ్రాన్ గులామ్ (7 సిక్సర్లు) పేరిట ఉండేది. అలాగే యూత్ వన్డేల్లో అత్యధిక స్కోరు సాధించిన ప్లేయర్‌గానూ షాజైబ్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు షామైల్ హుస్సేన్ (150) పేరిట ఉండేది. కాగా, పాకిస్థాన్ శుభారంభం దక్కింది. షాజైబ్ ఖాన్‌– ఉస్మాన్ ఖాన్ (60బీ 94 బంతుల్లో, 6 ఫోర్లు) తొలి వికెట్‌కు 30.4 ఓవర్లలో 160 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలుత నిదానంగా ఆడిన ఈ జోడీ క్రమంగా గేర్ మార్చి వేగంగా పరుగులు చేసింది. ఈ క్రమంలో ఇద్దరు అర్ధశతకాలు సాధించారు. అయితే మరింత ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ఆయుష్ విడదీశాడు. అనంతరం భారత్ బౌలర్లు పుంజుకున్నారు. క్రమంగా వికెట్లు తీశారు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో మాత్రం షాజైబ్ స్కోరబోర్డును ముందుకు నడిపించాడు. 100, 150ం మార్క్‌ను అందుకున్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో ఆఖరి ఓవర్‌లో షాజైబ్ వికెట్ కోల్పోయాడు. టీమిండియా బౌలర్లలో సమర్థ్ నాగరాజు మూడు వికెట్లు, ఆయుష్ రెండు, యుధజిత్, కిరణ్ తలో వికెట్ తీశారు. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడుతుండగా.. రెండు గ్రూప్‌లుగా విభజించిన విషయం తెలిసిందే. భారత్, పాకిస్థాన్, జపాన్, యూఏతో గ్రూప్–బీలో ఉండగా.. డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్, నేపాల్ గ్రూప్–ఏలో ఉన్నాయి.



## వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి

ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులను పాకిస్థాన్ పొందింది. అయితే, ఈ టోర్నీ ఎక్కడ జరుగుతుందనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. పాకిస్థాన్‌కు తమ జట్టును పంపేది లేదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇప్పటికే స్పష్టం చేసింది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ భవిష్యత్తుపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల త్వరలో కీలక నిర్ణయం తీసుకోవచ్చు. ఈ నేపథ్యంలో నవంబర్ 29న ఐసీసీ సమావేశం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి బిసిసిఐ, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) మధ్య ఖచ్చితంగా ఉద్రిక్తత నెలకొంది. అయితే ఈరోజు (నవంబర్ 30) క్రికెట్ మైదానంలో భారత్–పాకిస్థాన్ మధ్య మరో పోరు జరుగుతోంది. ఈరోజు అండర్–19 ఆసియాకప్‌లో భారత జట్టు పాకిస్థాన్‌తో పోటీపడుతోంది. ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరుగుతోంది. ఈ టోర్నీలో పాకిస్థాన్, జపాన్, ఆతిథ్య యూఏఈతో పాటు భారత్ గ్రూప్–బిలో నిలిచింది. కాగా డిఫెండింగ్ చాంపియన్ బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ గ్రూప్–ఎలో ఉన్నాయి. ఒక్కో గ్రూపు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. డిసెంబర్ 6న సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత డిసెంబర్ 8న ఫైనల్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం, షార్జా క్రికెట్ స్టేడియంలలో ఈ టోర్నీ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. మహ్మద్ అమన్ నేతృత్వంలోని భారత జట్టు తొమ్మిదోసారి అండర్–19 ఆసియాకప్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ముందుగా పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో పటిష్ట ప్రదర్శన చేయాల్సిన అవసరం ఉంది. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో, ఐపీఎల్ 2025 మెగా వేలంలో చరిత్ర సృష్టించిన 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి ఉంది.



## 30 బంతుల్లో 70 పరుగులు

### దుబాయ్‌లో దుమ్మురేపిన జానీ బెయిర్‌స్టో

యూఏఈలోని జెడ్డాలో జరిగిన ఐపీఎల్ మెగా ఆక్షన్‌లో చాలా మంది స్టార్ ఆటగాళ్లు అమ్ముడుపోని సంగతి తెలిసిందే. ఇందులో జానీ బెయిర్‌స్టో కూడా ఉన్నాడు. ఇంగ్లండ్ జట్టులోని ఈ పవర్ ఫుల్ వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మన్‌ను ఏ జట్టు కూడా వేలం వేయలేదు. ఐపీఎల్ 2019, 2014లో సెంచరీలు చేసినప్పటికీ, ఈ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. తాజాగా, వేలంలో అమ్ముడవ్వని ఈ ప్లేయర్.. ఫ్రాంచైజీలు ఎంత పెద్ద తప్పు చేశాయో నిరూపించాడు. అబుదాబి టీ–10 లీగ్‌లో, జానీ బెయిర్‌స్టో కేవలం 30 బంతుల్లో 70 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతను ఆఫ్ఘన్ స్పిన్నర్ షర్ఫుద్దీన్ అష్రాఫ్ వేసిన ఒక ఓవర్లో మూడు సిక్సర్లు, రెండు ఫోర్ల సహాయంతో 27 పరుగులు చేశాడు. అద్భుతమైన పవర్ హిట్టింగ్‌ను ప్రదర్శిస్తూ, 35 ఏళ్ల అనుభవజ్ఞుడైన ఆటగాడు మైదానంలోని ప్రతి మూలకు షాట్‌లు కొట్టాడు. అబుదాబి టీ10 లీగ్ 28వ మ్యాచ్‌లో అబుదాబి జట్టు మోరిస్‌విల్లే సాంప్ ఆర్మీతో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన సంప్ ఆర్మీ నిర్ణీత 10 ఓవర్లలో బోర్డ్‌పై 109 పరుగులు ఉంచింది. ఆతిథ్య అబుదాబి జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు, జానీ బెయిర్‌స్టో ఈ కీలక బాధ్యత వహించాడు. ప్రతికూల పరిస్థితుల్లో జానీ బెయిర్‌స్టో తన అంతర్గత శక్తిని మేల్కొల్పడంతో.. ఆరో ఓవర్లో లెఫ్టార్మ్ స్పిన్నర్ షర్ఫుద్దీన్ అష్రఫ్‌కు చుక్కలు చూపించాడు. డీప్ మిడ్ వికెట్ మీదుగా బెయిర్‌స్టో రెండు సిక్సర్లు బాదాడు. తర్వాతి బంతికి థర్డ్ మ్యాన్ వైపు ఫోర్ కొట్టి, డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్స్ బాదాడు. ఓవర్ చివరి బంతిని ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ స్వీర్ థర్డ్ మ్యాన్ వైపు మరో ఫోర్ బాదాడు. ఈ విధంగా ఓవర్‌లో మొత్తం 27 పరుగులు పిండుకున్నాడు. దీంతో 6 ఓవర్లలో స్కోరు 54/3గా మారింది. కానీ, 10 ఓవర్లలో జట్టు స్కోరు 106/4లుగా నిలిచింది. దీంతో విజయానికి మూడు పరుగుల దూరంలో ఆగిపోయింది. బెయిర్‌స్టో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో నిలదొక్కుకోగా, మరో ఎండ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ పరుగులు చేయలేకపోయారు. జానీ బెయిర్‌స్టో 2019 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. టోర్నీలో 50 మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, తొమ్మిది హాఫ్ సెంచరీలతో 1589 పరుగులు చేశాడు. 2019 నుంచి 2021 వరకు, అతను సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. అక్కడ అతని ఫీజు రూ. 2 కోట్ల 20 లక్షలు. 2022 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ 207 శాతం పెరుగుదలతో 6 కోట్ల 75 లక్షల రూపాయల భారీ మొత్తానికి అతన్ని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి అతను ఈ జట్టులో భాగమయ్యాడు. కానీ మెగా వేలానికి ముందు, పంజాబ్ అతనిని నిలుపుకోలేదు. దీంతో ఈ పవర్ హిట్టర్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు.












## మినీ స్కర్ట్ లో మురిపించిన కపూర్ బ్యూటీ!

ఫ్యాషన్ వరల్డ్ లో శ్రద్ధా కపూర్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ప్రతీసారి సంథింగ్ స్పెషల్ డిజైనర్ దుస్తుల్ని ఎంపిక చేసుకుని హైలైట్ అవుతుంది. అదే డిజైన్ లో తనదైన మార్క్ హీటెక్కించే అందాల్ని అమ్మడు అంతే హైలైట్ చేస్తుంది. తాజాగా అమ్మడు గత రాత్రి జీక్యూ మెన్ ఆఫ్ ది ఇయర్ 2024 ఈవెంట్‌కు హాజరైంది. రెడ్ కార్పెట్ ని మరోసారి హీటెక్కించింది. కార్పెట్ పై ఎంత మంది భామలు వాక్ చేసినా? కపూర్ బ్యూటీని కొట్టే వాళ్లు లేనంతగా అలరించింది. నలుపు రంగు మినీ స్కర్ట్ లో అమ్మడు తళుకులీనింది. ఆఫ్-ది-షోల్డర్ బ్లాక్ దుస్తుల్లో మురిపించింది. వందశాతం ఒరిజినల్ నూలుతో తయారు చేసిన దుస్తులివి. మినీ-లెంగ్త్ ఎంసెట్‌లో ప్లంగింగ్ నెక్‌లైన్, స్లీవ్‌లెస్ ఆఫ్-షోల్డర్ పట్టీలు, హిప్ వద్ద డబుల్ డార్ట్ , ఫిగర్-హగ్గింగ్ సిల్హౌట్ డ్రెస్ డిజైన్ ని మరింత హైలైట్ చేసాయి. అమ్మడి హైట్ ని మ్యాచ్ చేస్తూ ఎంతో పక్కాగా డిజైన్ చేసారు. క్రిస్టియన్ లౌబౌటిన్ నుండి బ్లాక్ అండ్ వైట్ హీల్డ్ బూట్‌లను ఎంచుకుంది.

జిమ్మీ చూ నుండి క్రిస్టల్ హార్ట్-షేప్ బ్యాగ్ - స్టేట్‌మెంట్ గోల్డ్ హూప్ చెవిపోగుల్లో మరింత అందంగా ఎలివేట్ అయింది. బోల్డ్ స్మోకీ ఐ షాడో కనుబొమ్మల్ని మిరంత అందంగా తీర్చిదిద్దింది. పెదాలకు లేత గులాబీ రంగు లిప్ స్టిక్ ఎంపిక చేసుకుంది. మెత్తంగా శ్రద్ధా కపూర్ అలంకరణ వావ్ అనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. మరి ఈ డిజైనర్ దుస్తుల ఖరీదు ఎంత అంటే? డేవిడ్ కోమా డ్రెస్ ధర 1,69,600. దీనిని ఆఫ్ ది షోల్డర్ వూల్ మినీ డ్రెస్ అని పిలుస్తారు. ఇక శ్రద్ధా కపూర్ ఇటీవలే స్త్రీ-2తో భారీ విజయం నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఏకంగా 800 కోట్ల వసూళ్లతో లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో సరికొత్త చరిత్ర రాసింది. ఉమెన్ సెంట్రిక్ చిత్రాల పరంగా ఈ రికార్డును ఇప్పట్లో కొట్టడం అసాధ్యం.



## బికినీలో స్టార్‌కిడ్ హొయలు

ప్రముఖ నటి పూజా భేడి నటవారసురాలు అలయ.ఎఫ్ పరిచయం అవసరం లేదు. ఈ భామ కెరీర్ ఆరంభమే నటిగా తనను తాను నిరూపించుకుంది. డ్యాషింగ్ పెర్ఫామెన్సెస్ తో యువతరంలో ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. కెరీర్ పరంగా సెలక్టివ్ గా ముందుకెళుతున్న ఆలయ ఎఫ్ ఇంతకుముందు సైఫ్ అలీఖాన్ లాటి సీనియర్ సరసనా ఓ సినిమాలో నటించింది. మరోవైపు సోషల్ మీడియాలోను బికినీ షూట్లతో ఈ కిల్లర్ బ్యూటీ యూత్ కి మైండ్ బ్లాక్ చేస్తోంది. తన 27వ పుట్టినరోజును పురస్కరించుకుని నవంబర్ 28న గోవాలో స్నేహితులు ప్రియమైనవారితో కలిసి ఫుల్ గా చిల్ చేసింది. పెద్ద తెరను మరింగించడంలో లేదా సోషల్ మీడియాల్లో చెలరేగడంలో ఈ బ్యూటీ స్టైలే వేరు. ఇటీవలే బర్త్ డే పార్టీ నుంచి కొన్ని ఫోటోలను తన అభిమానుల కోసం ఇన్ స్టాలో షేర్ చేసింది. గోవా ట్రిప్ లోంచి హిడెన్ ఫోటోషూట్లను ఒకటొకటిగా ఇప్పటికీ ఇన్ స్టాలో రిలీజ్ చేస్తోంది ఆలయ. తాజాగా పింక్ బికినీలో హొయలు పోతున్న ఓ వీడియో షూట్ ని ఇన్ స్టాలో షేర్ చేయగా అది తుఫాన్ స్పీడ్ తో యూత్ లోకి దూసుకెళ్లింది. ఈ వీడియోలో ఆలయ పింక్ బికినీ.. దానికి కాంబినేషన్ గా టోన్డ్ బాడీతో ధగధగలాడింది.

# అందాల శ్రద్దా నిలువెత్తు అందం

2008లో సిద్దు ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్దా దాస్ ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో నటించింది. కానీ కాలం కలిసి రాకపోవడంతో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాలేదు. చేసిన చిన్న సినిమాలు సైతం భారీ విజయాలు సొంతం చేసుకోలేదు. అయితే ఆమె అందం ఇన్నాళ్లు ఇండస్ట్రీలో ఉండేలా చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 15 అవుతున్నా ఇప్పటికీ అదే అందం, అదే జోష్ ఆమెలో కనిపిస్తూ ఉంటుంది అంటూ అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి శ్రద్ద అందాల ఫోటోలు వైరల్ అవుతున్నాయి. శ్రద్దా దాస్ సినిమాలతో కంటే ఎక్కువగా సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోల కారణంగా వైరల్ అవుతూ ఉంటుంది. కేవలం హీరోయిన్‌గానే నటించాలి అని కాకుండా వచ్చిన ప్రతి ఒక్క అవకాశంను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసే శ్రద్దా దాస్ లేడీ విలన్‌గానూ మెప్పించింది. ఆ మధ్య వరుసగా ఐటెం సాంగ్స్ ఆఫర్లను సైతం అందుకుంది. క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ సినిమాలు చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవుతూ, అప్పుడప్పుడు వెబ్ సిరీస్‌లు, చిన్న సినిమాలతో సందడి చేస్తూ వస్తోంది.

సోషల్ మీడియాలో శ్రద్దా షేర్ చేసే ప్రతి ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ అమ్మడు ఎక్కువగా చీర కట్టు ఫోటోలతో నెటిజన్స్ ను కవ్విస్తూ ఉంటుంది. ఈసారి బ్లూ డ్రెస్‌లో థైస్ అందాలను చూపించడం ద్వారా కన్నుల విందు చేస్తుంది. టైట్ డ్రెస్‌లో శ్రద్దా దాస్ చాలా అందంగా కనిపిస్తుంది అంటూ నెటిజన్లు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికీ యంగ్ హీరోలకు జోడీగా నటించగల సత్తా ఉన్న అదం ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తప్పకుండా ఈమె ముందు ముందు అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటుంది అనే నమ్మకం వ్యక్తం అవుతోంది.